PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

గురువారం 04-06-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 272 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# తెలంగాణ కోటి రత్నాలవీణ

- త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల
- టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం
- జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ
- న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ
- 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- విజన్-2047 లక్ష్యం దిశగా ముందుకు..
- కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం
- నాటి నుంచి రాష్ట్ర హితంకై శ్రమిస్తున్నాం
- రాచరికం, పెత్తనాన్ని సమాజం సహించదు
- నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదు
- ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం
- రుణమాఫీతో రైతులను రుణ విముక్తి చేశాం
- తొలి ఏడాదిలోనే రూ.22 వేల కోట్లు జమ
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి
- సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చిత్తశుద్ధి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తాం
- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు
- రాష్ట్ర మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి వెల్లడి
- ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విషెస్
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ







తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిషికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు. "పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వం అన్నారు. గత 30 నెలల తమ పాలనలో ప్రజా సంకల్పాన్ని నిజం చేయడంలో విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. పేజి 2లో ▶



## చీలిక దిశగా మమత పార్టీ: బెంగాల్ మంత్రి వ్యాఖ్యలు

తృణమూల్ కాంగ్రెస్ రెండుగా చీలడానికి సిద్ధంగా ఉందని పశ్చిమ బెంగాల్ మంత్రి తపస్ రాయ్ వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో కనిపించిన పరిస్థితులే ఇక్కడా రానున్నాయన్నారు. ఆ రాష్ట్రంలో శివసేన పార్టీ రెండు ముక్కలైన సంగతి తెలిసిందే. పార్టీ గుర్తు విషయంలోనూ వివాదం నడిచింది. దానిని ఉద్దేశించే మంత్రి మీడియాతో మాట్లాడారు. రాజకీయంగా పెద్దగా ప్రాధాన్యం లేనివారికి టీఎంసీ చోటు కల్పించిందని.. అందుకే ఇప్పుడు పార్టీలో అంతర్గతంగా నెలకొన్న అసంతృప్తి బయటపడుతోందన్నారు. టీఎంసీ విచ్ఛిన్నదిశగా ఉందని, చివరకు రాజకీయరంగం నుంచి కనుమరుగవుతుందన్నారు. ఈ నేత 2024లో తృణమూల్ కాంగ్రెస్ నుంచి భాజపాలో చేరారు. పేజి 2లో ▶

## మోదీ రాసిచ్చారు.. పవన్ చదివారు: జగదీశ్ రెడ్డి



హైదరాబాద్: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి స్పందించారు. పవన్ వ్యాఖ్యలు అర్ధరహితంగా ఉన్నాయన్నారు. తెలివితక్కువ మాటలు మాట్లాడటం మంచిది కాదన్నారు. కాంగ్రెస్, జనసేన కలిసి నాటకాలాడుతున్నాయన్న ఆయన.. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకొని డ్రామాలు ఆడుతున్నారంటూ మండిపడ్డారు. మోదీ రాసిచ్చారు.. పవన్‌కల్యాణ్ చదివారంటూ జగదీశ్ రెడ్డి ఆరోపించారు.

## రష్యాలో మంత్రి నారా లోకేశ్‌కు ఘన స్వాగతం



తెదేపా కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ రష్యా రాజధాని మాస్కో నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ నిఖిలేశ్ గిరి, ప్రవాసాంధ్రులు ఘన స్వాగతం పలికారు. ఈ నెల 7 వరకు లోకేశ్ రష్యాలో పర్యటించనున్నారు. సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌లో ఆయన పాల్గొననున్నారు.

# మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా? : పవన్

- తెలంగాణపై తనకు ఎంతో ప్రేమ ఉందని, అది రాజకీయాలకు అతీతమైందని తెలిపారు.
- హైదరాబాద్‌లో అడుగు పెట్టొద్దంటూ బెదిరించడం సరికాదని, తాను బెదిరింపులకు భయపడనని స్పష్టం చేశారు.
- తెలంగాణ ప్రజలు ఎప్పుడూ తనకు అండగా నిలిచారని, జనసేన పార్టీని కూడా తెలంగాణలోనే స్థాపించామని గుర్తు చేశారు.
- తనకు అధికారంపై కాదు, మార్పుపైనే ప్రేమ ఉందని చెప్పారు.
- తెలంగాణ ప్రజలకు ఆంధ్రాపై విద్వేషం లేదని, రెండు రాష్ట్రాల ప్రజల మధ్య విభేదాలు సృష్టించవద్దని సూచించారు.



హైదరాబాద్: తెలంగాణపై తనకు ఎంతో ప్రేమ ఉందని, అది రాజకీయాలకు అతీతమైందని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణ ప్రజలు తనకు ఎన్నోసార్లు అండగా నిలిచారన్నారు. తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడిన పవన్.. తనను బెదిరించేలా మాట్లాడుతున్న వారిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పేజి 2లో ▶

## సంక్షేమం నుంచి సంక్షోభంలోకి తెలంగాణ

- పుష్కర తెలంగాణ కాస్తా ముష్కర తెలంగాణ
- తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ నేత కెటిఆర్



## గుడ్‌న్యూస్..

### 290 పోస్టులకు టీజీపీఎస్సీ నోటిఫికేషన్



హైదరాబాద్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేళ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వివిధ శాఖల్లో 290 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. రోడ్లు భవనాల శాఖలో 222 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ సివిల్ ఇంజినీర్, 49 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, కాలుష్య నియంత్రణ మండలిలో 19 అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు తెలిపింది. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ సివిల్ ఇంజినీర్ పోస్టులకు ఈ నెల 6 నుంచి జులై 13 వరకు; అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ పోస్టులకు ఈ నెల 8 నుంచి జులై 15వరకు; పీసీబీలో అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులకు జూన్ 10 నుంచి జులై 17వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. పూర్తి నోటిఫికేషన్లను తమ అధికారిక వెబ్‌సైట్‌లో చూడొచ్చని టీజీపీఎస్సీ కార్యదర్శి ఎం.హరిత ఓ ప్రకటనలో తెలిపారు.

## యశ్వంత్‌పుర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తృటిలో తప్పిన ప్రమాదం



## రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి

ఉద్యమకారులను గుర్తించి గౌరవిస్తాం తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి పొన్నం



# ప్రథమ చికిత్సకే పరిమితం కావాలి ఆర్ ఎమ్ పి డబ్ల్యూ ఏ

- శిక్షణను పూర్తి చేసి గ్రామీణ వైద్యులను ఆదుకోవాలి
- పేద గ్రామీణ వైద్యులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు ఇవ్వాలి
- మండల సమావేశంలో అసోసియేషన్ నేతల డిమాండ్




గ్రామీణ వైద్యులు (ఆర్ ఎమ్ పి) ఎవరైనా సరే తమ పరిధి దాటకుండా కేవలం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) సేవలు మాత్రమే అందించాలని ఆర్ ఎమ్ పి డబ్ల్యూ ఏ అసోసియేషన్ పిలుపునిచ్చింది ములకలపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఆర్ ఎమ్ పి డబ్ల్యూ ఏ మండల సమావేశం మండల అధ్యక్షుడు బి విశ్వాస్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా కూడా ప్రభుత్వ జిల్లా వైద్య అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు ఈ నేపథ్యంలో గ్రామీణ వైద్యులంతా నిబంధనలకు లోబడి తమ పరిధిలోనే ఉంటూ కేవలం ప్రథమ చికిత్స సేవలు మాత్రమే అందించాలని స్పష్టం చేశారు ప్రభుత్వానికి విజ్ఞప్తి సమావేశంలో అసోసియేషన్ నేతలు ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచారు ప్రభుత్వం గతంలో గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇస్తామని చెప్పి, మధ్యలోనే నిలిపివేసిందని మండిపడ్డారు ఇప్పటికైనా ఆ నిలిపివేసిన శిక్షణను వెంటనే పూర్తి చేసి, గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన పేద గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని కోరారు

భారీగా తరలివచ్చిన వైద్యులు:

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండి కొమరయ్య, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొండలరావు రామ్మూర్తి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బి.విశ్వాస్ మండల సెక్రెటరీ రఫీ నాగరాజు గంగపురి సురేష్ గంట వెంకటేశ్వర్లు సుభాని రాంబాబు సత్యనారాయణ అందే రమేష్ వెంకటేశ్వరరావు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్మూర్ కోర్టులో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



ఈరోజు ఆర్మూర్ కోర్టు లోతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆర్మూర్ కోర్ట్ ఆవరణలో వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జూనియర్ సివిల్ జడ్జి సరళ రాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అలయ్ బలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

- డా. పెసర్ విజయ్ చందర్ రెడ్డి కి ఘనంగా సన్మానశీ



హైదరాబాద్ లో అలయ్ బలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వరంగల్ మెడికల్ జేఏసీ కో ఛైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డిని మరియు డాట్స్ ఛైర్మెన్ డా. బూర నర్సయ్య గౌడ్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ జేఏసీ ల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు,సామాజిక సంస్థల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు మరియు ప్రముఖులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరులు, ఉద్యమకారులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.

# మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా? : పవన్

మొదటిపేజీ తరువాయి

**మీరెవరయ్యా.. నన్ను బెదిరించడానికి?**

"ఈ మధ్యన కొందరు నన్ను హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావ్.. ఇక్కడ నీకేం పని అని అడుగుతున్నారు. అసలు మీరెవరయ్యా నన్ను బెదిరించడానికి..? బెదిరించే వాళ్ల అయ్య జాగీరా.. తెలంగాణ. మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా? నాపై దాడులు చేస్తామంటున్నారు కదా..! అందుకే నా అడ్రస్ తెలియాలనే ఇంటి వద్దే ప్రెస్‌మీట్ పెట్టా. నాకు తెలంగాణలో బెదిరింపుల కన్నా ఆంధ్రాలోనే అధికం. తెలంగాణ యువతకు అద్భుతమైన అవకాశాలు రావాలని కోరుకొనే వ్యక్తిని నేను. ఆంధ్రాలో నన్ను తిరగనివ్వం అంటే వారాహి అనుమతి ఇచ్చింది తెలంగాణ ప్రజలే. నాకు ఎన్నో ఏళ్లుగా తెలంగాణ ప్రజలు అండగా నిలిచారు. జనసేనను తెలంగాణ నడిబొడ్డున ఏర్పాటు చేశాం"

**అధికారంపై ప్రేమ లేదు..**

"తెలంగాణలో పార్టీ బలోపేతం చేయాలని మా నేతలు చాలా సార్లు అడిగారు. ఆంధ్రాలోనే అధికారం కోరుకోని వాడిని. తెలంగాణలో అధికారం ఎందుకు కోరుతాను. నాకు అధికారంపై ప్రేమకాదు.. మార్పుపైనే ప్రేమ. తెలంగాణ ప్రజలకు ఆంధ్రాపై విద్వేషం లేదు. తెలంగాణ ప్రజలు ద్వేషం పెంచుకుంటే ఒక్క ఏపీ వ్యక్తి కూడా ఇక్కడ ఉండేవారు కాదు. తెలంగాణ నలుమూలల నుంచి తిరిగిన వ్యక్తిని.. ఇప్పుడు నన్ను విమర్శించేవాళ్లు ఆదిలాబాద్ అడవుల్లో తిరగలేదు.. నేను తిరిగాను"

**బెదిరింపులకు లొంగే వాడిని కాదు..**

"నేను తెలంగాణకు వ్యతిరేకిని కాదు.. విభజించిన తీరుకు మాత్రమే వ్యతిరేకిని. సామాజిక తెలంగాణ రావాలని చెప్పి మరీ వచ్చాను. పార్లమెంటు తలుపులు మూసి విభజించిన తీరు తప్పని చెప్పా. తెలంగాణ వ్యతిరేకం అని వైఎస్ చెప్పినా, ఆయనకు ఊడిగం చేశారు. బెదిరింపులకు లొంగిపోయేవాడిని కాదు.. నేను ఇప్పటివరకు ఒక్క తెలంగాణ నాయకుడిని కూడా ఒక్క మాట అనలేదు. నాకు రెచ్చగొట్టడం ఇష్టంలేదు.. ఎన్నోసార్లు తగ్గి ఉన్నా. గద్దర్ బతికున్న రోజుల్లో మీరంతా ఎక్కడ ఉన్నారు? గద్దర్ వచ్చి తనకు బండి కొనివ్వాలంటే రెండు రోజుల్లో కొనిచ్చాను. గద్దర్ బతికి ఉన్న రోజుల్లో ఆయనకు మీరు ఏం చేశారు?ఒక విశ్లేషకుడి వ్యాఖ్యల వల్ల గొడవ మొదలైంది. ఆ విశ్లేషకుడిపై కేసులు పెట్టిన విషయం నాకు మొదట్లో తెలియదు. నాకు తెలిశాక కేసులు వద్దు వదిలేయమని చెప్పా. ఆ తర్వాత ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్‌లు పెట్టి నన్ను తిట్టారు. తెలంగాణలో ప్రతి సమస్యకు ఆంధ్రావారే కారణమా"

**కబ్జా నిరూపిస్తే.. ఆ భూమి రాసిచ్చేస్తా..**

"ప్రత్యేక తెలంగాణ కోరుకున్న మర్రి చెన్నారెడ్డి వల్లే సినీ ఇండస్ట్రీ చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చింది. తెలుగు ప్రజలు 50 ఏళ్లు కలిసి ఉన్న రాజధాని.. హైదరాబాద్. తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా ఫర్వాలేదు. పాలకులు వేరు.. ప్రజలు వేరు.. పాలకులను తిట్టండి.. ప్రజలను కాదు. దేశంలో ఎన్నో ప్రాంతాల్లో తెలుగువారు ఉన్నారు. అక్కడకి ప్రజలు మన తెలుగు ప్రజల్ని పంపిస్తే మన పరిస్థితి ఏమిటి? నేను చెరువును ఆక్రమించుకున్నానని ఆరోపణలు చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గారికి చెబుతున్నా.. ఒకవేళ నేను కబ్జా చేశానని నిరూపణ అయితే, స్వాధీనం చేసుకోండి.. రాసిచ్చేస్తా. కేసీఆర్ బీఆర్ఎస్ పెట్టి.. ఏపీకి వచ్చినప్పుడు స్వాగతించా. జనసేన మాజీ నేతలను బీఆర్ఎస్‌లోకి తీసుకున్నా స్వాగతించా. కేవలం 2వేల మందితో సభ పెట్టుకుంటామంటే అనుమతి ఇవ్వరా? విశ్లేషకులు ఇష్టానుసారం మాట్లాడినా మా అభిప్రాయం చెప్పకూడదా? ఇలాంటి విశ్లేషకుల వల్లే కమ్యూనిజం చచ్చిపోయింది"

**తెలంగాణలో పోటీ చేస్తాం.. నేనే తిరుగుతా!**

"ఇప్పటి వరకు నిర్ణయించుకోలేదు. కానీ, మీరు అంటున్నారు గనక చెబుతున్నా. తెలంగాణలో జనసేన ఉంటుంది. మేం ఇక్కడ పోటీ చేస్తాం. అవసరమైతే తెలంగాణలో నేనే తిరుగుతాను. మేమే తిరుగుతాం. ప్రతి సమస్య మీద మాట్లాడతాం. ప్రతి అన్యాయాన్నీ ఎదుర్కొంటాం. నా తెలంగాణ భారతదేశంలో అంతర్భాగం. మీరు బెదిరిస్తే భయపడం. తెలంగాణను వ్యతిరేకించిన వారే పదవుల్లో కూర్చొన్నారు. వ్యతిరేకించినవారే ఎమ్మెల్యేలు అయ్యారు" అని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు.

# చీలిక దిశగా మమత పార్టీ: బెంగాల్ మంత్రి వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

తిరుగుబాటు వర్గానికి టీఎంసీ ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నాయకత్వం వహిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. తమ పార్టీని ఐప్యాక్ హైజాక్ చేసిందని, అది ఇక మమతా బెనర్జీ (ఘీఖఘ్ఘు దీఖఅవతీయవవ)ది కాదని ఈ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. సుమారు 50 మంది ఎమ్మెల్యేలు మమత నాయకత్వం నుంచి బయటకు వచ్చి పార్టీ గుర్తును సొంతం చేసుకోవాలనుకుంటున్నారని పార్టీ జాతీయ ప్రతినిధి రిజుదత్తా అన్నారు. రితబ్రత బెనర్జీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత కావాలని కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు కోరుకుంటున్నారని చెప్పారు. శోభన్‌దేబ్ చటోపాధ్యాయ ఉండాలని మమత భావిస్తున్నారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని రితబ్రత, సందీపన్ సాహాను టీఎంసీ బహిష్కరించింది. అలాగే రిజును సస్పెండ్ చేసింది.

నేను పోరాడుతా లేకపోతే..: మమత

ఇదిలా ఉంటే.. ఎన్నికల అనంతరం తమ పార్టీ నేతలపై జరుగుతోన్న దాడులకు వ్యతిరేకంగా మమత మంగళవారం కోల్‌కతాలో భారీ ధర్నా చేపట్టారు. "నేను పోరాడుతాను లేకపోతే చనిపోతాను. ఒక వేదిక ఏర్పాటు చేసుకోవడానికి కూడా మాకు అనుమతి ఇవ్వలేదు" అంటూ ఈ సందర్భంగా బెంగాల్‌లోని భాజపా ప్రభుత్వంపై దీదీ విమర్శలు గుప్పించారు. ఇటీవల ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై కూడా రాళ్లు, గుడ్లు విసిరి దాడి చేసిన సంగతి తెలిసిందే.

# యశ్వంత్‌పుర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తృటిలో తప్పిన ప్రమాదం

మొదటిపేజీ తరువాయి

అనంతపురం జిల్లా గుత్తి రైల్వే స్టేషన్‌లో యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం తృటిలో తప్పింది. జాయింట్ కప్లింగ్ ఊడి ఎస్ 6, ఎస్ 7 బోగీలు రైలు నుంచి విడిపోయాయి. దీంతో అప్రమత్తమైన లోకోపైలట్.. ఆ రైలును నిలిపివేసి చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు.

యశ్వంత్‌పుర్ నుంచి బిహార్‌లోని కటిహార్‌కు వెళ్లే రైలు గుత్తి రైల్వేస్టేషన్‌లో ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపైకి వస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వెనక బోగీలు విడిపోవడాన్ని గమనించిన లోకోపైలట్ ఆ బోగీలు ఇంజిన్‌ను ఢీకొట్టకుండా నెమ్మదిగా బ్రేక్ వేసుకుంటూ ముందుకు తీసుకెళ్లారు. దీంతో నెమ్మదిగా ఆ వెనక బోగీలు ఇంజిన్ వైపు భాగాన్ని ఆనుకోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. మరమ్మతులు గానీ, విడిభాగాలు మార్చడం గానీ అవసరం లేదని అధికారులు తెలిపారు. ప్లాట్‌ఫాంపై ఈ రెండు బోగీలకు లాక్ చేశారు. ప్రాసెస్ మళ్లీ చెక్ చేసుకున్న అనంతరం రైలు ముందుకు సాగింది. దీంతో దాదాపు అరగంట పాటు రైలు ఆలస్యమైంది.

# రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రాజకీయ పార్టీలకు అతీతంగా కృషి చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిని గౌరవిస్తామని మాటిచ్చారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని రాష్ట్ర ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను చదివి మంత్రి వినిపించారు. అలాగే, హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను మంత్రి ఎగురవేశారు. హుస్నాబాద్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ నంబర్ 3 ద్వారా తెలంగాణ ఏర్పాటైందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తె తెలంగాణ అనేది కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదని, కోట్లాదిమంది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని చెప్పుకొచ్చారు. త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ, నేడు అభివృద్ధి సంక్షేమానికి చిరునామాగా నిలిచిందని ఉద్ఘాటించారు. తెలంగాణను ప్రజాపాలన ప్రభుత్వంలో మరింత సమానత్వంతో, మరింత ప్రగతితో ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# సంక్షేమం నుంచి సంక్షోభంలోకి తెలంగాణ

తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు తెలంగాణ కళాకారులకు కేటీఆర్ సన్మానం చేశారు.

అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు అభివృద్ధి, సంక్షేమానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలోకి నెట్టబడిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నో పాటలు రాశారని కేటీఆర్ గుర్తు చేశారు. ఉద్యమ ప్రస్థానంలో కేసీఆర్ అనేక పాత్రలు పోషించారని, తెలంగాణ సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అనే నినాదంతో ముందుకు సాగి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కేసీఆర్ జీవిత గాథపై సినిమా తీయాలని ఒక దర్శకుడు తనను కలిసిన సందర్భాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆలోచిద్దామని కేసీఆర్ చెప్పారని, తెలంగాణ ఆవిర్భావం అనేది అన్ని ప్రతికూల పరిస్థితులను ఛేదించి సాధించిన చారిత్రక విజయమని ఆ దర్శకుడు అభిప్రాయపడ్డారని తెలిపారు. కేసీఆర్ అనే మూడు అక్షరాల ముందు 'ముఖ్యమంత్రి' అనే పదవి చాలా చిన్నదిగా కనిపిస్తుందని ఆయన వ్యాఖ్యానించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన కేటీఆర్.. 'పుష్కర తెలంగాణ ఇప్పుడు ముష్కరుల తెలంగాణగా మారిపోయింది. నిష్ఫల తెలంగాణగా మారిపోయింది' అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం పదవిని మాత్రమే కాదు.. అవసరమైతే ప్రాణత్యాగానికీ సిద్ధపడ్డ నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడిన ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించి వేలాది కుటుంబాల కష్టాలను తీర్చిన నాయకుడు కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొందరు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ పరిస్థితులపై స్పందిస్తూ.. 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే విజయం సాధించిందని, 2023 ఎన్నికల్లో కూడా ఒంటరిగానే పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని ఆరోపిస్తూ, ప్రస్తుతం రాష్ట్రాన్ని వెనక్కి నెట్టే విధంగా పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తూ.. గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలను దెబ్బతీస్తోందని ఆరోపించారు. 'వడ్డించిన విస్తరి లాంటి తెలంగాణను కుక్కలు చింపిన విస్తరిగా మార్చుతున్నారు' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంక్షేమం, అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ అన్నారు. అయితే ఈ పరిస్థితులు శాశ్వతం కాదని, 2028 డిసెంబర్‌లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ కోటి రత్నాలవీణ

మొదటిపేజీ తరువాయి

ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, విద్యా రంగంలో భాగంగా ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ క్లాసులు ప్రారంభించామన్నారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, త్వరలోనే జూనియర్ కాలేజీల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అద్దె ఇళ్ల బాధలు, కష్టాల నుండి పేదలకు విముక్తి కలిగించేందుకు గత 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించగా, ఇందుకోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఈసారి క్యూఆర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. కొత్త రేషన్‌కార్డులను కూడా పంపిణీ చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు.మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్? రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

కాగా.. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా అసెంబ్లీ సమీపంలోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు జాతీయ జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో హైదరాబాద్‌లోని సచివాలయం, అసెంబ్లీ భవనాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తొలి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. హనుమకొండలో అమరవీరుల స్థూపానికి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వద్ద నివాళి అర్పించి జెండాను ఆవిష్కరించారు. నల్గొండ క్లాక్ టవర్ కూడలి వద్ద అమరవీరుల స్థూపానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాళి అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పుష్పాలతో నివాళి అర్పించారు. అనంతరం పోలీసు పరేడ్ మైదానంలో జాతీయపతాకావిష్కరణ చేశారు. నల్గొండలోని కలెక్టరేట్?లో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. అమరవీరుల త్యాగ ఫలితమే మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. తెలంగాణ చరిత్ర గురించి మాట్లాడాలంటే నల్గొండ ప్రస్తావన లేకుండా ఒక్క పేజీ కూడా ముందుకు సాగదన్నారు. నల్గొండ కేవలం జిల్లా కాదని విప్లవాల పురిటి గడ్డ, అన్యాయంపై తిరగబడ్డ వీరుల అడ్డా అని వెంకట్?రెడ్డి చెప్పారు. నా భూమి జోలికొస్తే ఆ భూమిలోనే నీ గోరి కడతాం అని దొరల గుండెల్లో వణుకు పుట్టించిందన్నారు. నల్గొండ గడ్డ మన పిల్లలు లాఠీ దెబ్బలు తింటే, శ్రీకాంతాచారి తన ప్రాణాన్ని త్యాగం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేదని అన్నారు. తానేప్పుడూ పదవుల కోసం ఆశపడలేదని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేరకపోతే ఈ పదవులు ఎందుకని నాడు మంత్రి పదవిని విసిరికొట్టి ఉద్యమంలోకి దిగిన చరిత్ర తనదన్నారు.

# ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా...

## ఆహ్లాదం పెంచేలా వేములవాడ బండ్ పార్క్ అభివృద్ధి

- భక్తులకు కనువిందు చేసేలా, ప్రత్యేక ఆకర్షణగా 40 ఫీట్ల మహాశివుడి విగ్రహం, సప్తమాత్రికల విగ్రహాలు
- త్వరలో అందుబాటులోకి బోటింగ్ సదుపాయం
- రాజన్న పుణ్య క్షేత్రానికి మరింత శోభ.. పర్యాటక రంగానికి ఊతం





మేకార్తి దినపత్రిక జూన్ -03 వేములవాడ

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పుణ్య క్షేత్ర ఆధ్యాత్మిక శోభ మరింత వెల్లివిరిసేలా గుడి చెరువు బండ్ పార్క్ పై మహాశివుడి విగ్రహం, సప్తమాత్రికల విగ్రహాల ఏర్పాటు పూర్తి అయింది. వేములవాడ గుడి చెరువు బండ్ పార్కును భక్తి భావం పెంచేలా.. ఆహ్లాదం.. ఆనందాన్ని పంచేలా వీటీఏడీఏ (వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ) ఆధ్వర్యంలో అందంగా తీర్చిదిద్దుతున్నారు. వేములవాడ దేవస్థానానికి సమీపంలో ఉన్న ఈ బండ్ పార్క్ ను పట్టణ ప్రజలు, ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంతో పాటు, సుందరీకరణ పనులు చేపడుతున్నారు. గుడి చెరువు అభివృద్ధి పనులను గత ఆరు నెలల క్రితం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రణాళిక ప్రకారం చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు ఆధ్యాత్మికత భావం ఉట్టిపడేలా, భక్తి భావం పెంపొందించేలా మహాశివుడి విగ్రహంతో పాటు, సప్తమాత్రికల విగ్రహాలు, అలాగే గుడి చెరువులో బోటింగ్ సదుపాయం ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆలోచన, ఆదేశాల మేరకు పర్యాటక శాఖ అధికారులు బండ్ పార్క్ లో 40 ఫీట్ల ఎత్తైన మహాశివుడి విగ్రహం, సప్తమాత్రికల విగ్రహాలు ఏర్పాటు చేశారు. గుడి చెరువులో బోటింగ్ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు టెండర్ దశలో ఉన్నాయి. వేగంగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి బోటింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసేందుకు పర్యాటక శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. బోటింగ్ సదుపాయం అందుబాటులోకి వస్తే కుటుంబాలతో వచ్చే భక్తులు, పర్యాటకులకు మరింత వినోదాన్ని అందించడంతో పాటు వేములవాడలో పర్యాటక రంగ అభివృద్ధికి కూడా దోహదపడనుంది. బండ్ పార్క్ లో శివుని విగ్రహం, సప్తమాత్రికల విగ్రహాల ఏర్పాటు, బోటింగ్ సదుపాయం, ఇతర అభివృద్ధి పనులపై పట్టణ ప్రజలు సానుకూల స్పందన వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభానికి సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తుది దశకు చేరుకున్న బండ్ పార్క్ మిగతా అభివృద్ధి పనులను పూర్తి చేసి, బోటింగ్ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చి త్వరగా ప్రారంభానికి సిద్ధం చేసేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం వేములవాడ పట్టణంలోని గుడి చెరువు బండ్ పార్క్ ను క్షేత్ర స్థాయిలో సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. నేమ్ బోర్డు, టాయిలెట్లు, ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పనులు పూర్తి చేసి త్వరలో ప్రారంభానికి సన్నాహాలు చేయాలని సూచించారు.

## 6.26 జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో"

మేకార్తి దినపత్రిక జూన్ 03 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి




పొగాకు రహిత సమాజం ఆరోగ్యకరమైన సమాజం నిర్మితం కొరకుఎశీజూూా చాష్ 2003 ప్రకారము పొగాకు వాడడం వల్ల అనేక రకాల క్యాన్సర్ గురవుతారని మరియు చిన్నపిల్లలు ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా వారు కూడా ప్రభావితం అవుతున్నారని పాఠశాలలకు దూరంగా 100 మీటర్ల దూరంలో ఉంచాలని మరియు చిన్నచిన్న దుకాణాలలో గుట్కా, పొగాకు, తంబాకు, బీడీ లను చిన్నపిల్లలకు అమ్మకుండా తనిఖీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామకృష్ణ, కృష్ణమూర్తి, అనూష ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, ఎస్సై అనిల్ కుమార్, చింతోజు భాస్కర్ పాల్గొన్నారు.

## కొమిరెడ్డి సేవలు మరువలేనివి..

- ఏడాదిలోపు రాములు, జ్యోతక్క విగ్రహాలు ఏర్పాటు చేస్తాం..
- కొమిరెడ్డి రాములు జయంతి వేడుకల్లో మంత్రి అడ్లూరి..



మేకార్తి దినపత్రిక : జోన్ - 03 బుధవారం మెట్ పల్లి మండలం కోరుట్ల టౌన్ "రిపోర్టర్"సాంబార్ మహేష్

న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా కోరుట్ల, మెట్ పల్లి ప్రాంత ప్రజలకు రాములు అందించిన సేవలు మరువలేని అని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతి వేడుకలు బుధవారం మెట్ పల్లి లో నిర్వహించగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరాస్థాయిగా నిలిచిపోయే విధంగా కొమిరెడ్డి రాములు, జ్యోతక్క విగ్రహాల ఏర్పాటుకు ప్రభుత్వం తరఫున ఏర్పాటుకు సహకరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాములు కుటుంబ సభ్యులు సూచించిన చోట వచ్చే జయంతి లోపు విగ్రహాల ఏర్పాటు ప్రభుత్వ పరంగా చేస్తామని మంత్రి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ నర్సింగరావు పర్యవేక్షణ లో విగ్రహ ఏర్పాట్ల పనులు చేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. వచ్చే జయంతి లోపు విగ్రహాల ఏర్పాటు ప్రక్రియ పూర్తి కావాలని మంత్రి అడ్లూరి అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజమ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్యతో పాటు కోరుట్ల నియోజకవర్గం లోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కులాంతర వివాహం ఆర్థిక ప్రోత్సాహానికి ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు.

మేకార్తి దినపత్రిక జూన్ 3 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



గత రెండు నెలల క్రితం కులాంతర వివాహం (×త్వతీ ఋర్వ మీుతీతీఋస్త్రవ) చేసుకున్న నూతన దంపతులు కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం వారికి అందించే 2,50,000/- రూపాయల ఆర్థిక సహాయ పథకానికి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ, అర్హులైన వారికి ప్రోత్సాహకాలు అందజేయడం ద్వారా సమాజంలో సమానత్వం, సౌహార్దత పెంపొందించే దిశగా ముందడుగు వేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దళితుల అభ్యున్నతికి చేస్తున్న కృషి విశేషంగా ప్రశంసనీయమైంది. చరిత్రలో తొలిసారిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో నిర్వహించేలా చేసిన ఘనత ఎమ్మెల్యేకే దక్కింది. డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ (ఙవీఙ) సమావేశాల్లో క్రమం తప్పకుండా పాల్గొంటూ, ఎస్సీ/ఎస్టీ కేసులపై దళితుల తరఫున ధైర్యంగా పోరాడుతూ, పోలీసు ఉన్నతాధికారులను కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములను చేస్తున్నారు. దళితవాడల్లో "సివిల్ రైట్స్ డే(పౌర హక్కులపై)" కార్యక్రమాలను నిర్వహిస్తూ హక్కులపై అవగాహన పెంపొందించడమే కాకుండా, అధికారులను నేరుగా ప్రజల వద్దకు తీసుకువచ్చే విధంగా సమర్థవంతమైన చర్యలు చేపడుతున్నారు. అన్యాయాలకు, గురై ఎస్సీ/ఎస్టీ కేసులు నమోదు చేసిన బాధితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించేలా చర్యలు తీసుకుంటూ, వారికి భరోసా కల్పిస్తున్నారు. దళితుల పక్షాన అంకితభావంతో పనిచేస్తూ, వారి హక్కులు, అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిలో చైతన్యం కలిగేలా కృషి చేస్తు, విద్యా రంగంలో దళిత పిల్లలకు మెరుగైన అవకాశాలు కల్పించే దిశగా మార్గనిర్దేశనం చేస్తున్నారు. శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సేవలను హర్షిస్తూ వారి కుటుంబ సభ్యులు అభినందించారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్:

మేకార్తి దినపత్రిక జూన్ 3 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



గజ్వేల్ నియోజకవర్గం ప్రజ్ఞాపూర్ శివాలయం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన ఆధ్వర్యంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు జన్మదినం పురస్కరించుకుని మొక్కలు నాటిచిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన రాష్ట్ర కోర్డినేటర్ చెప్యాల రాజేశ్వర్ రావు ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కెసిఆర్ నేతృత్వంలో హరీష్ రావు తెలంగాణ ఉద్యమం లో వారు కీలక పాత్ర పోషించి తెలంగాణ సాధించిన గోప నేత మన హరీశ్ రావు అని కొనియాడారు హరిత సేన అధ్వర్యం లో మొక్కలు నాటి జనహృదయ నేత హరీష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలయజేశారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా చేపట్టిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో. హరిత సేన గజ్వేల్ మండల్ కోర్డినేటర్ రాచకొండ మహేష్5 వా వార్డ్ కౌన్సిలర్ మానే రూప వెంకటేష్ ఏకలాదేవి కనకరాజు యాదవ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మెతుకు సాయిబాబా నాగరాజు తుమ్మ శ్రీనివాస్ గుండ్ర ప్రశాంత్ ఎజాస్ ఐసన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## వెంకట సాయి నగర్ కాలనీ లో పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్ల మంజూరుకు

- ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన అధ్యక్షులు విజయేందర్ రెడ్డి



మేకార్తి దినపత్రిక : జోన్ - 03 బుధవారం కోరుట్ల టౌన్ "రిపోర్టర్"సాంబార్ మహేష్

వెంకట సాయి నగర్ కాలనీలో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను తక్షణమే మంజూరు చేయాలని కోరుతూ కాలనీ అధ్యక్షుడు ఏ. విజయేందర్ రెడ్డి కాలనీ సభ్యులు, టీం సభ్యులు కలిసి ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్. రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీలో సరైన రోడ్లు లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రహదారులు పూర్తిగా బురదమయంగా మారి ప్రజలు రాకపోకలు సాగించడంలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు జారి పడే ప్రమాదం కూడా అధికంగా ఉందని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్. రెడ్డి సమస్యను సానుకూలంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సీసీ రోడ్ల మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు రమేష్ గౌడ్, రవికుమార్, సంజీవ్, ఐలేష్ యాదవ్, రమేష్ యాదవ్, శంకర్, రమేష్ శెట్టి, గోపాల్, సర్వ సత్తయ్య యాదవ్ పాల్గొన్నారు. అలాగే టీం సభ్యులు ఆర్. గోవింద్, జి. అశోక్, బి. చలపతి రావు, సి. హెచ్. శ్రీనివాస్ గౌడ్, కొల్ల నవీన్ కుమార్, భూపతి నరసింహ, విద్యాసాగర్, రామకృష్ణ, శివ, బాల కొమురయ్య, నరేష్, జగన్, స్వామి, చంద్రం చారి, గణేష్, హుసేన్ తదితరులు హాజరయ్యారు.

# ఉల్టా పల్టీ కొట్టిన కారు.. డ్రైవర్‌కు గీత కూడా లేదు..!

మేకార్తి దినపత్రిక జూన్ 03 ప్రతినిధి



నిజామాబాద్ నుంచి ముస్తాబాద్ వైపు వస్తున్న ఓ కారు మార్గమధ్యంలో అదుపుతప్పి ఉల్టా పల్టీలు కొట్టింది. ఈ ఘటన చిప్పలపల్లి--నామాపూర్ గ్రామాల మధ్య చోటుచేసుకుంది. కారును గబ్బర్ సింగ్ అనే వ్యక్తి నడుపుతున్నట్లు సమాచారం. ప్రమాద తీవ్రతను చూస్తే భారీ ప్రాణనష్టం జరిగి ఉండేదనే పరిస్థితి. అయితే అదృష్టవశాత్తూ కారు పలుమార్లు పల్టీలు కొట్టినా డ్రైవర్‌కు ఒక్క గీత కూడా పడలేదు. ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడటంతో స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. కారు వేగం, రోడ్డు పరిస్థితులు లేదా ఇతర కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. "కారు నుజ్జునుజ్జు.. డ్రైవర్ మాత్రం సేఫ్" అంటూ ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు కు పదవి విరమణ

## ఘన సన్మానం చేసిన సర్పంచ్ లచ్చినర్స్ నగదు బహూకరణ




మే కార్తి దినపత్రిక (జూన్ 4) గన్నేరువరం మండల ప్రతినిధి బుర్ర కోటేష్ గౌడ్

గన్నేరువరం గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు న్యాత చంద్రయ్య, కవ్వంపెల్లి ఎల్లయ్య కు పదవి విరమణ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించి 5000 రూపాయలతో నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, పంచాయతీ కార్యదర్శి వెంకటరెడ్డి, కారోబార్ మాధవరావు, వార్డు మెంబర్లు దుర్మెట్ల కనకలక్ష్మి, మంగరాపు లక్ష్మి, బోయిని కుమార్, రంగనవేణి సతీష్, మచ్చ సాయి కృష్ణ, వెదిరే విజేందర్ ,బొడ్డు శ్రీనివాస్, రాములు యాదవ్, సొల్లు సంపత్, శ్రీనివాస్, సాయి, దేవరాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పకృతిని కాపాడుదాం భవిష్యత్తును నిలబెట్టుదాం

## – పర్యావరణ చట్టాలపై అవగాహన




మేకార్తి దినపత్రిక జూన్ 3 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవం సందర్భంగా గంభీర్రావుపేట గ్రామంలోనీ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో, పర్యావరణ చట్టాలపై అవగాహన, వన్యప్రాణి సంరక్షణ, అడవుల యొక్క ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ మల్లుగారి. పద్మ నర్సాగౌడ్ గారిచే మొక్కలు మరియు అటవీశాఖ సిబ్బంది మొక్కలు నాటినారు. ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల అటవీ క్షేత్ర అధికారి జి.నాగేశ్వరరావు గారు, వేములవాడ అటవీ క్షేత్ర అధికారి ఖలీలుద్దీన్ , రెండు రేంజ్లా అటవీ శాఖ సిబ్బంది, గంభీరావుపేట గ్రామ పాలకవర్గం, గంభీరావుపేట గ్రామస్తులు పాల్గొన్నారు

# సర్కారు బడుల్లో బడిబాట పండుగ... నాణ్యమైన విద్య

## – వికృర్తి లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయుడు

వేములవాడ, జూన్ 3, మేకార్తి దినపత్రిక ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని లో భాగంగా ఈరోజు ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేముల విద్యార్థులు మరియు తల్లిదండ్రులచే ప్రతిజ్ఞ చేయించి బడిబాట ఆవశ్యకత మరియు ప్రతిజ్ఞ యొక్క పూర్తి వివరాలు వివరించనైనది.. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వికృతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరు బడిబాట కార్యక్రమంలో భాగస్వామిగా పాల్గొని



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ను విజయవంతం చేయాలని, పాఠశాల వయస్సు ఉన్న పిల్లలందరినీ బడుల్లో చేరారుగా చూడాలని, ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ సాయి విద్యా ప్రమాణాలను అందించడం మరియు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రత్యేక సహాయం అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు మరియు పౌష్టికాహార మధ్యాహ్న భోజనం, విశాలమైన ఆట స్థలంతో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యద్య నాణ్యమైన విద్య అందించబడుతుందని, కావున మేధావులు, విద్యావంతులు, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోఅత్యధిక సంఖ్యలో పిల్లలను చేర్పించి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ వంతు సహకారం అందించాలని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్చేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గుర్తింపు

## – ఉత్తమ ఫలితాలు సాధించిన పదవ తరగతి విద్యార్థులకు సన్మానం
## – తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్

మేకార్తి దినపత్రిక (జూన్ 4 )గన్నేరువరం మండల ప్రతినిధి బుర్ర కోటేష్ గౌడ్

గన్నేరువరం చదువుతో సమాజంలో గుర్తింపు వస్తుందని విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన పదవ తరగతిలో 500 పైన మార్కులు సాధించిన పదిమంది విద్యార్థులను సన్మానించారు. చొక్కల్ల వర్షిణి 572 హన్మండ్ల అక్షిత్ 563 లింగంపల్లి లలితాక్షరి 547 బొమ్మ దేని తిరుమలేష్ 534 లింగంపల్లి అక్షిత లహరి 527 గుండమని 515 నేలపట్ల త్రివేణి 512 వడ్లకొండ నిఖిల్ 503 సుధగోని వివేక్ 502 లు లింగంపల్లి అభిలాష్ 500 లు 500 మార్కుల పై చిలుకు సాధించారు. అనంతరం హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమని అన్నారు. గ్రామానికి చెందిన చొక్కల్ల వర్షిని ఐఐఐటి బాసరలో సీటు సాధించడం సంతోష కరమని అన్నారు. ఇలాంటి సన్మానాలు విద్యార్థులకు ఉన్నత చదువులకు ప్రోత్సలంగా ఉంటాయని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు గ్రామానికి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. సన్మానం పొందిన పదిమంది విద్యార్థులు వాగ్దేవి విద్యా మందిర్ పూర్వ విద్యార్థులు కావడం అభినందనీయం అని అన్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ వాగ్దేవి విద్యామందిర్ కరస్పాండెంట్ బూట్ల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ సుదగోని మల్లేశం



గౌడ్ ఉప సర్పంచ్ న్యాలపట్ల రాజు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు న్యాలపట్ల సత్తయ్య గౌడ్ గణిత ఉపాధ్యాయుడు న్యాలపట్ల శంకర్ గౌడ్ నెహ్రూ యూత్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుదగోని లక్మన్ గౌడ్ రజక సంఘం అధ్యక్షుడు లింగంపల్లి అనిల్ లింగంపల్లి లక్ష్మయ్య చొక్కాల్ల సంపత్ న్యాలపట్ల రాజు కొంకణి గణేష్ శివాజీ తదితరులు పాల్గొన్నారు

# కవి వెంకట్ కు రాష్ట్ర సాహితీ సన్మానం

మేకార్తి దినపత్రిక జూన్ 3 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఐనాపూర్ గ్రామానికి చెందినప్రముఖపద్యకవి,సంస్కృభాషా ప్రచార సమితి,,వరంగల్,మెదక్ ,కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు డా బి.వెంకట్ హైదరబాదులో రాష్ట్ర సాహితీ సన్మానమును పొందారు. శ్రీ త్యాగరాయగానసభ, తెలంగాణరాష్ట్రభాషా సాంస్కృతికశాఖ సంయుక్తనిర్వహణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను పురస్కరించుకొని చిక్కడపల్లిలోగల కళాలలిత కళావేదికలో జరిగిన ప్రపంచ శాంతి అను కవిసమ్మేళనములో ప్రముఖ పద్యకవి , వ్యాఖ్యాత డా బి.వెంకట్ శ్రీత్యాగరాయగానసభ అధ్యక్షులు శ్రీ కళా వి ఎస్ జనార్ధన్ మూర్తి, తెలుగు రాష్ట్రాల జ్ఞాన మహాయజ్ఞం కేంద్రంవ్యవస్థాపకులు,ప్రముఖ ఆధ్యాత్మిక పుస్తకాల రచయిత పురాణపండ శ్రీనివాస్,సినీగేయకవి మౌనశ్రీ మల్లిక్, రక్షణశాఖ విశ్రాంత ఉద్యోగి,సభాసంధానకర్త పెద్దూరి వెంకటదాసు,ప్రముఖ కవయిత్రి శైలజామిత్ర చేతులమీదుగా రాష్ట్ర సాహితీ సన్మానమును పొందారు. 51 మంది కవులు,కవయిత్రులు పాల్గొన్న ఈ కవిసమ్మేళనములో ఐనాపురము ,సిద్ధిపేటజిల్లానుండి ఒక్కరే పాల్గొని ప్రపంచశాంతి, తెలంగాణ సంస్కృతి మొదలగు అంశాలపై సందేశమిచ్చి,కవితాగానం చేశారు. ఇందుకుగాను వెంకట్ ను అభినందిస్తూ,



విష్ణుసహస్రనామాలు,యుగేయుగే పుస్తకాలతోపాటు,ప్రశంసాపత్రము,శాలువాతో సన్మానించారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులు పిన్నింటి రత్నం, ఉమ్మడి వరంగల్, మెదక్ జిల్లా కవులు వెంకట్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# పొన్నం తెలంగాణ నీ అయ్యా జాగీరు కాదు,

## – పవన్ కళ్యాణ్ పై మతిభ్రమించి మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్
## – పొన్నం నోటి దూల తెలంగాణ ఆత్మగౌరవానికి చేటు.
## – జనసేన కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి ఫైర్.

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్,మంద జయ ప్రకాష్ రెడ్డి జూన్ 03.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు "జనసేన పార్టీ సాధక్" లతో నవ నిర్మాణ సభకు వచ్చి దిశ నిర్దేశం జనసైనికులకు చేసేందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ హైదరాబాద్ కు రావడాన్ని జీర్ణించుకోలేని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మతిభ్రమించి మాట్లాడుతూ తెలంగాణ నీ అయ్యా జాగీరు కాదని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, అదే విధంగా పొన్నం




ప్రభాకర్ తెలంగాణ కూడా నీ అయ్యా జాగీరు కాదని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంటు కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. కరీంనగర్ లో పోటీ చేసేందుకు ఎన్నికలకు భయపడి ఇతర జిల్లాకు పారిపోయి అక్కడ ఇతర పార్టీల నాయకులతో చాటుమాటు ఒప్పందాలు చేసుకొని దొంగదారిలో గెలిచిన నువ్వు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై మాట్లాడడం సిగ్గుచేటని బేతి మహేందర్ రెడ్డి మండిపడ్డారు. పొన్నం ప్రభాకర్ నోటి దూలతో కరీంనగర్ లో జీరో అయిన కూడా ఇంకా తగిన బుద్ధి రాలేదని, ఈ నోటి దూల వలన తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరానికి చేటుగా మారిందని, పొన్నం ప్రభాకర్ వ్యవహార శైలి ఇలాగే కొనసాగితే మాత్రం రాబోయే ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేసిన డిపాజిట్ గల్లంతవ్వడం ఖాయమని, ఇప్పటికైనా మీ పద్ధతి మార్చుకోకపోతే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని ఉరికించి కొడతారని బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు.

# దివ్యాంగుల సంక్షేమ రక్షకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**– తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం**
**– జూన్ 2, 2026: మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయము**

మేకార్తి దినపత్రిక : జోన్ – 03 బుధవారం( మంచిర్యాల జిల్లా ) కోరుట్ల టౌన్"రిపోర్టర్"సాంబార్ మహేష్



తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ నుండి మంచిర్యాల జిల్లా లో వికలాంగుల కి ట్రై మోటారైజడ్ స్కూటీలు, బ్యాటరీ వీల్ చైర్లు, బ్యాటరీ ట్రై సైకిళ్ళు, లాప్టాప్ లు, 5 జి స్మార్ట్ ఫోన్లు, బిజినెస్ ఎంపవర్ కార్ట్స్ ఇతర ఉపకారణాలు ను ప్రభుత్వం సలహా దారులు హార్కర వేణుగోపాల్, ఎం ఎల్ ఏ ప్రేమ్ సాగర్ రావ్, కనీస వేతనాల కార్పొరేషన్ చైర్మన్ జనక్ ప్రసాద్,కలెక్టర్ కుమార్ దీపక్ తో కలసి తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య జిల్లా సంక్షేమ శాఖ అధికారి రావుఫ్ ఖాన్ అధ్యక్షతన పంచడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దివ్యాంగుల పెద్దన్న, వికలాంగుల సంక్షేమ అభివృద్ధి ప్రధాత రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, శాఖ అధికారుల సహకారంతో దివ్యాంగుల సంక్షేమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. కోర్టు ఉద్యోగాలు లో 4 శాతం రిజర్వేషన్ ఉన్నత విద్యలో 5 శాతం% రిజర్వేషన్ నిరుద్యోగులు కోసం జాబ్ పెట్రోల్ ఏర్పాటు చేసి వందల మంది దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు దివ్యాంగులు దివ్యాంగులను పెండ్లి చేసుకుంటే కళ్యాణ లక్ష్మి తో పాటు అదనంగా 2 లక్షలు రూపాయల ప్రోత్సాహకం దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలను పున ప్రారంభించి ఈ రోజున 11 వేల దివ్యాంగుల సంఘాలు ఏర్పడటానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులను ప్రోత్సహించి దాదాపు 80 వేల మంది పొదుపు చేసుకునేలా ఆర్థికంగా ఎదిగే దిశగా నడిపించడం దివ్యాంగుల కార్పొరేషన్ లో పనిచేసే దివ్యాంగ ఉద్యోగులకి 2010 పి ఆర్ సి, 2015 పి ఆర్ సి, 2020 పి ఆర్ సి అమలు దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు 40% శాతం వైకల్యానికి ట్రై మోటారైజడ్ స్కూటీలతో పాటు బ్యాటరీ ట్రై సైకిళ్ళు, ఇన్నోవేటివ్ బ్యాటరీవీల్ చైర్లు,బ్యాటరీ వీల్ చైర్లు, బిసినెస్ ఏంపవర్ కార్ట్స్, బిసినెస్ ఆటోస్ ,అంద విద్యార్థుల కొరకు హై ఎండ్, లో ఎండ్ ల్యాప్ టాప్ లు, ట్యాబ్ లు, ఉన్నత విద్య అభ్యసిస్తున్న శారీరక దివ్యాంగులకు అమలు చేయడం, బధిరుల కోసం 5 జి స్మార్ట్ ఫోన్లు, వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, సంక కర్రల పంపిణీ కొరకు ప్రత్యేక శిబిరాలు సహాయ ఉపకరణాలకు సంబందించి గత ప్రభుత్వంలో ఉన్న నిబంధనలు 20కి పైగా తొలగించి సులభతరం రాష్ట్ర వ్యాప్తంగా 1000 మందికి పైగా కిరాణం షాప్ నడుపుకునే వారు, టైలరింగ్ చేసే వారు, ఫోటో గ్రాఫర్ గా ఇలా అనేక వృత్తులు చేసుకునే వారు లబ్ది పొందారు మహిళ సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ సహాయంతో శాఖ ప్రధాన కార్యాలయంలో 16 మంది దివ్యాంగ అమ్మాయిలకు ఉపాధి రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు దాదాపు 80 మందికి పైగా ఔట్ సోర్సింగ్ విధానంలో కనీస భృతి లేక ఇబ్బంది పడుతున్న వారికి ఉద్యోగాలు 6 సం.ల లోపు వయస్సు ఉన్న దివ్యాంగులకు శస్త్ర చికిత్సలు చేసి సాధారణ వ్యక్తులుగా మార్చడం కోసం బాల భరోసా కార్యక్రమం పోలీస్ అడ్మినిస్ట్రేటివ్ మరియు టెక్నికల్ ఉద్యోగాలలో దివ్యాంగులకు ప్రత్యేక రిజర్వేషన. ఇందిరమ్మ ఇండ్లలో 5% శాతం రిజర్వేషన్ ద్వారా వేల మంది దివ్యాంగులకు సొంత నివాసం రాజీవ్ యువ వికాసంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రితో మాట్లాడి షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ లో షెడ్యూల్డ్ కులాల దివ్యాంగులు, షెడ్యూల్డ్ తెగల కార్పొరేషన్ లో షెడ్యూల్డ్ తెగల దివ్యాంగులకు 5% శాతం రిజర్వేషన్ వికలాంగుల ఉద్యోగులు రెండు దశబ్దాలుగా చేస్తున్న నిరీక్షణకి ముగింపు పలుకుతూ ఉన్న చోటనే / అతి దగ్గరలో పదోన్నతి పొందేలా, 70% శాతం పైన దివ్యాంగత్వం ఉన్న దివ్యాంగులకు బదిలీలు లేకుండా జి.ఓ. నం. 34 అమలు చేయడం ప్రపంచ వికలాంగుల దినోత్సవం రోజున ఓడి సౌకర్యం కల్పించేలా జియో సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న దివ్యాంగులను సకలాంగులు పెండ్లి చేసుకున్నప్పుడు ఇచ్చే ప్రోత్సాహకం అందజేత 1981నుండి ఎన్నడూ లేని విదంగా దివ్యాంగుల కార్పొరేషన్ లో నెలలో 1వ బుధవారం, 3వ బుధవారం ప్రత్యేక గ్రీవెన్స్ దివ్యాంగుల కొరకు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జీవన్ జి దీప్తి (పారా ఓలింపిక్ బ్రాంజ్ మెడల్ )కి ఎస్ ఏ టి ఎస్ సహకారం తో 1 కోటి రూపాయల నగదు, గ్రూప్ 2 ఉద్యోగం, 500 గజాలు స్థలం ఇప్పించడం, స్పోర్ట్స్ పాలసీ ఏర్పాటు రాష్ట్రంలోని దివ్యాంగుల సంక్షేమం దిశగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్గం, అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో అనేక పథకాలు అమలు చేస్తూ దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.

# చేర్యాల మున్సిపాలిటీ 11వ వార్డులో సీసీ రోడ్డు పనుల ప్రారంభం.



మేకార్తి దినపత్రిక జూన్ 3 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల మున్సిపాలిటీ 11వ వార్డులోని బొడ్డురాయ్ మైసమ్మ గుడి సమీపంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముస్తాల అరుణ, వైస్ చైర్మన్ , కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, గుడి పెద్దలు, మాజీ మున్సిపల్ చైర్మన్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ , స్థానిక నాయకులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వార్డు అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణం వల్ల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే భవిష్యత్తులో కూడా వార్డు అభివృద్ధికి అవసరమైన మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వార్డు ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వరల్డ్ సైకిల్ డే సందర్భంగా ఈరోజు అంబేద్కర్ విగ్రహం నుండి బతుకమ్మ ఘాట్ వరకు సైకిల్ ర్యాలీ



మేకార్తి దినపత్రిక, జూన్ 03 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ఇట్టి కార్యక్రమానికి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నాగేశ్వరరావు మరియు వారి బృందం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్ మరియు వారి బృందం మరియు వివిధ పాఠశాలల బాల బాలికలు, వ్యాయామ ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంఘ సభ్యులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అలాగే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ కాలుష్య నివారణకు ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించాలని, భావితరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఎక్కువ మొత్తంలో మొక్కలను నాటాలని కాలుష్య రహిత వాతావరణం మన యువతరం కు అందించాలని, ఇందు గురించి ప్రతి ఒక్కరు కూడా సాధ్యమైనంత వరకు మొక్కలు నాటే ప్రయత్నం చేయాలని వాటి సంరక్షణ భారం వహించాలని తెలియజేశారు దాదాపు 170 మందితో ఇట్టి కార్యక్రమం విజయవంతం అయిందని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్ తెలియజేశారు.

# చేర్యాల క్రీస్తు సంఘం 5వ వార్షికోత్సవ పండుగ.

**– అంతర్జాతీయ క్రీస్తు సువార్తికులు డాక్టర్ ఎడ్వర్డ్ డబ్ల్యూ రౌస్.**
**– ముఖ్య అతిథి సిహెచ్. కుశాల్కర్ అడిషనల్ డీసీపీ సిద్దిపేట కమిషనరేట్.**
**– అతిథులు:ముత్యాల అరుణ బాల నరసయ్య మున్సిపల్ చైర్మన్.**
**– కొమ్ము రాజేశ్వరి నర్సింగరావు కౌన్సిలర్.**

మేకార్తి దినపత్రిక జూన్ 3 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల పట్టణంలో క్రీస్తు సంఘం మందిరం 5వ వార్షికోత్సవం సువార్తికులు డాక్టర్ పాల్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించేవారు ఆత్మతోను, సత్యంతోను, ఆరాధించవలెనని అనే అంశంపై డాక్టర్ ఎడ్వర్డ్ డబ్ల్యూ రౌస్ ప్రసంగించడం జరిగినది. పిల్లలు సమాజ భవిష్యత్తుకు వారసులు, సమాజం యొక్క సంస్కృతి, సంప్రదాయాలు మరియు జ్ఞానము ఒక తరం నుండి మరొక తరానికి బదిలీ అవ్వడంలో వీరు కీలకమైన వారదులు, వారి అమాయకత్వం , నిజాయితీ మరియు ఉత్సాహము ద్వారా సమాజంలో కరుణ, సానుభూతి, మరియు ప్రేమను పెంపొందిస్తారు. పిల్లల సుజనాత్మకత మరియు కొత్త ఆలోచనలు, సమాజంలో మార్పు తీసుకురావడానికి మరియు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినివ్వడానికి ఎంతగానో దోహదపడుతాయి అని సిద్దిపేట జిల్లా అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కుషాల్కర్ అన్నారు. విద్యార్థి విద్యార్థులకు కాపీలు అందజేయడం జరిగినది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ ఎడ్వర్డ్ డబ్ల్యూ రౌస్, ఏ డి సి పి కుశాల్కర్, మున్సిపల్ చైర్మన్ ముస్తాల అరుణ బాల్ నరసయ్య, కౌన్సిలర్ కొమ్ము రాజేశ్వరి నర్సింగరావు, దళిత రత్న అవార్డు గ్రహీతలు కర్రోళ్ల అన్నమ్మ నవజీవన్ కు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది. . సమావేశ అనంతరం రుచికరమైన ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల దైవ సేవకులు, సంఘ పెద్దలు, సంఘ నాయకులు, పురుషులు, స్త్రీలు, యవనస్తులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



మేకార్తి దినపత్రిక జూన్ 03 వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కొనరావుపేట మండలం మర్తన్నపేట, కథలాపూర్ మండలం తంద్రియాల గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

# శాత్రాజూపల్లి గ్రామంలో అగ్నిప్రమాదం గీత కార్మికుల ఉపాధికి తీవ్ర నష్టం

వేములవాడ ఆర్ సి, జూన్ 3, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

శాత్రాజూపల్లి గ్రామ పరిధిలోని పరంపొగు ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదంలో పెద్ద సంఖ్యలో ఈత, తాటి చెట్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంతో గీత కార్మికుల జీవనాధారం తీవ్రంగా దెబ్బతింది. అనేక సంవత్సరాలుగా గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు ఉపాధిని కోల్పోయి ఆందోళన చెందుతున్నాయి.ఈ ఘటనపై గౌడ సంఘం అధ్యక్షులు వికుర్తి నారాయణ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదం వల్ల గీత కార్మికులకు అపార నష్టం వాటిల్లిందని, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టాన్ని అంచనా వేసి బాధిత గీత కార్మికులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు. అలాగే దగ్ధమైన ఈత, తాటి చెట్ల పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఘటనతో గ్రామ ప్రజలు కూడా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి, వారి ఉపాధి పునరుద్ధరణకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటే బడిబాట లక్ష్యం

చందుర్థి, మే 3, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :



ప్రాథమిక, ఉన్నత పాఠశాల సనుగులలో నేడు బడిబాట కార్యక్రమం ఇంటింటా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను తెలిజేషారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అంబడి శంకర్ మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలు కలిగిన నాణ్యమైన విద్యను అందించుటలో కేవలం ప్రభుత్వ పాఠశాలలే అనుభవం అర్హతలు కలిగిన ఉపాధ్యాయులచే అందించబడుతున్నారు వైయుక్తిక ప్రతిభా పాటవాలను వెలికితీసి సృజనాత్మకత వైపు ఆలోచింపజేసి స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించుట తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ లక్ష్యమని అన్నారు మీ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుటకు తల్లిదండ్రులు కృషిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాందాడి శ్రీనివాసరెడ్డి, కోరెపు శ్రీనివాస్, మాదవి, నవ్యలు పాల్గొన్నారు

# సీపీఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన కోర్టు కానిస్టేబుల్ భాస్కర్.

**- జిల్లా కోర్టు ఆవరణలో గుండె నొప్పితో కుప్పకూలిని వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కొనరావుపేట కోర్టు కానిస్టేబుల్ భాస్కర్.**

**- కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ ని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే,**

మేకార్తి దినపత్రిక జూన్ 03 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ఈరోజు జిల్లా కోర్టు ఆవరణలో ఇల్లంతాకుంట మండలం కట్కూరు గ్రామానికి చెందిన వెంకటేశం కోర్టు కి హాజరు కాగా అకస్మాత్తుగా గుండె నొప్పితో కుప్పకులగా అక్కడే ఉన్న కొనరావుపేట పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ సకాలంలో స్పందించి సీపీఆర్ చేయడంతో బాధితుడు స్పృహలోకి రావడంతో పాటు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.కానిస్టేబుల్స్ చాకచక్యంగా వ్యవహరించడంతో వెంకటేశం ప్రాణాలతో బయటపడ్డారు. సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ లను నెటిజన్లు అభినందిస్తున్నారు.హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి తక్షణం సాయపడేలా పోలీసులకు ఉన్నతాధికారులు ఇప్పించిన సీపీఆర్ శిక్షణ ఓ నిండు ప్రాణం నిలబెట్టింది.

# టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవితతో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ భేటీ



మేకార్తి దినపత్రిక జూన్ 03 ప్రతినిధి

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవితతో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ భేటీ అయ్యారు బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో హైదరాబాద్ బ్రిటిష్ హైకమిషన్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ అడ్వైజర్ నళిని రాఘురామన్ తో కలిసి డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ మర్యాద పూర్వకంగా కవితను కలిశారుభారత్ -- యునైటెడ్ కింగ్ డమ్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, ఇతర అంశాలపై చర్చించారు సమావేశంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# గ్రామ, వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ఆయిల్ పామ్ సాగు, పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలి**

**- ఘన వ్యర్థాల నిర్వహణపై స్పష్టంగా వివరించాలి**

**- బడి బాట కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**- ప్రత్యేక గ్రామ, వార్డు సభల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్**





మేకార్తి దినపత్రిక జూన్ -03 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో నిర్వహించనున్న ప్రత్యేక గ్రామ, వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీఓలతో బుధవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష నిర్వహించారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామం, వార్డులో సభలు నిర్వహించి, ప్రజలతో ప్రత్యక్షంగా చర్చించాలని, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.గ్రామ సభల వేదికగా పంటల మార్పిడి, ఆయిల్ పామ్ సాగు, ఫార్మర్ రిజిస్ట్రీ, సన్న వడ్ల సాగు తదితర అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. లాభదాయక పంటగా ఆయిల్ పామ్ సాగు విస్తరణకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలను ప్రభావవంతంగా అమలు చేయాలని, కంపోస్ట్ షెడ్లను సక్రమంగా నిర్వహించి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను ముందుగానే గుర్తించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, మిషన్ భగీరథ ట్యాంకులను శు భ్రపరచాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు ఫాగింగ్ యంత్రాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మొక్కలు నాటేందుకు ముందుగానే గుంతలు సిద్ధం చేయడంతో పాటు నర్సరీల నిర్వహణ, ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు.గ్రామ, వార్డు సభల్లో బడి బాట కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని, మండల విద్యాధికారులు, ఇంటర్ విద్యాధికారులు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యాసంస్థల పునఃప్రారంభానికి ముందే పరిశుభ్రత పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.జనగణన నిర్వహణలో ఛార్జ్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని, ఎన్యూమరేటర్లకు పూర్తి స్థాయి అవగాహన ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభమయ్యే షెడ్యూల్ ప్రకారం శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రజలకు కలిగే సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. 14 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపిస్తే సరిపోతుందని ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. బీఎల్వోలు అప్రమత్తంగా వ్యవహరించాలని, అంగన్వాడీ సిబ్బంది, మున్సిపాలిటీల్లోని ఆర్పీలు తహసీల్దార్లకు సహకరించాలని ఆదేశించారు.గ్రామ, వార్డు సభలకు జన సమీకరణ చేపట్టాలని, ఎజెండా ప్రకారం ప్రతీ అంశంపై చర్చించాలని అన్నారు.సమీక్షలో జిల్లా వేములవాడ ఆర్డీఓ కె.ఎస్.బి కుమారి, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదును పెంచాలి

**- రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితారాణా**

**- అన్ని జిల్లాల కలెక్టర్లు, డీఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**




మేకార్తి దినపత్రిక జూన్ -03 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రతి పాఠశాలలో కనీసం 10 శాతం మేర విద్యార్థుల నమోదును పెంచాలని విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి యోగితా రాణా సూచించారు.బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల విద్యాశాఖ పనితీరును సమీక్షించారు.రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితారాణా మాట్లాడుతూ.. బడిబాట కార్యక్రమాన్ని గ్రామాలు, వార్డుల స్థాయిలో విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించారు. పాఠశాల విద్యతో పాటు ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల్లో కూడా ప్రవేశాల పెంపుపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పాహార పథకం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం వంటి కార్యక్రమాలు ఈ విద్యా సంవత్సరంలో అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సదుపాయాలపై తల్లిదండ్రులు, విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.డిగ్రీ కళాశాలల్లో నైపుణ్యాధారిత విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థుల్లో ఉద్యోగ అవకాశాలను పెంపొందించే విధంగా కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.వీసీలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, ఇంటర్మీడియట్ అధికారి శరత్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర చారి, మెప్మా ఏఓ మీర్జా ఫసహత్ అలీ బేగ్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, విద్యా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అన్ లోడింగ్ లో వేగం పెంచాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ధాన్యం కొనుగోళ్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**



మేకార్తి దినపత్రిక,జూన్ -03 రాజ్యాంగ సద్గురు జిల్లా ప్రతినిధి

అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాముల్లో ధాన్యం అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాంలలో అన్ లోడింగ్ వేగవంతం చేయడం, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసివేశారు.. తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ బుధవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసి ఉన్న బస్తాలను వెంటనే అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాములకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు ఇంకా అవసరమైన గన్ని సంచులు ముందస్తుగా తెప్పించాలని, రైస్ మిల్లుల నుంచి తీసుకోవాలని సూచించారు.కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి వాహనాలు, హమాలీలను అపరెల్ పార్క్ కు పంపించి, అన్ లోడింగ్ వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, వాహనాలను ఇతర కేంద్రాలను తరలించాలని సూచించారు.కొనుగోళ్లు వేగంగా చేపట్టి.. మూడు రోజుల్లో పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com